పైలాన్‌కాలనీలోని సబ్ పోస్టాఫీస్ వద్ద ఖాతాధారులు

పోస్టాఫీస్‌లో డబ్బు స్వాహాపై కొనసాగుతున్న విచారణ

- రూ.60 లక్షల వరకు లెక్కతేలినట్లు చెబుతున్న అధికారులు
- రూ. కోటికి పైగా ఉంటుందంటున్న ఖాతాదారులు

నందికొండ, డిసెంబర్ 21 : నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్‌కాలనీ సబ్ పోస్టాఫీస్‌లో పలువురి ఖాతాల్లోంచి సబ్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ డబ్బులు స్వాహా చేసిన ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేపడుతున్నారు. సదరు అధికారి ఎన్ని డబ్బులు తీసుకుంది ఇంకా లెక్క తేలనప్పటికీ సుమారు కోటి రూపాయలకు పైగా స్వాహా చేసినట్లు ఖాతాదారులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళల పేరుతో ఉన్న ఖాతాల్లోంచి, ఫిక్స్‌డ్ డిపాజిట్ల నుంచి సదరు పోస్టుమాస్టర్ డబ్బులు తస్కరించాడు. గురువారం కూడా చాలా మంది ఖాతా దారులు పోస్టాఫీసుకు వచ్చి తమ ఖాతాలు చెక్ చేసుకోగా అందులో డబ్బులు లేనట్లుగా చెప్పడంతో ఆందోళనకు గురయ్యారు. ఈ సమాచారం ఆలస్యంగా తెలుసుకున్న బాధితులు ఇంకా వస్తుండడంతో సదరు అధికారి స్వాహా చేసిన నగదు ఇంకా పెరిగే అవకాశం ఉంది. అయితే పోస్టల్ అధికారులు మాత్రం ఇప్పటి వరకు రూ.60 లక్షల నగదు తీసుకున్నట్లు తేలిందని చెబుతున్నారు. పోస్టల్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని ఖాతాదారులు కోరుతున్నారు.

బాధితులకు న్యాయం చేస్తాం : పోస్టల్ ఇన్‌స్పెక్టర్

ఈ విషయమై దేవరకొండ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మదన్‌మోహన్‌ను వివరణ కోరగా సేవింగ్, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు తీసుకున్న ఖాతాదారులు అధైర్య పడొద్దని, వారి ఖాతా పుస్తకంలో నమోదై ఉన్న నగదును పోస్టల్ శాఖ చెల్లిస్తుందన్నారు. పైలాన్ సబ్‌పోస్టాఫీస్‌లో పలువురి ఖాతాల్లోంచి పోయిన నగదుపై విచారణ చేస్తున్నామని, ఇప్పటి వరకు రూ.60 లక్షల వరకు వచ్చింని తెలిపారు. బాధితులు ఇంకా వస్తున్నందున నగదు పెరిగే అవకాశం ఉందన్నారు. సబ్ పోస్ట్‌మాస్టర్ రామకృష్ణను సస్పెండ్ చేశామని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామన్నారు.

బాలికా అక్షరాస్యతను పెంపొందించాలి

- సీడీపీఓ పద్మావతి

అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ గంధం పద్మావతి

నిడమనూరు, డిసెంబర్ 21 : బాలికల్లో అక్షరాస్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. మండలంలోని ముకుందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బాలికా విద్య, మహిళా సాధికారత, పోషణ్ అభియాన్‌పై అవగాహన కల్పించారు. లింగ వివక్షకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఆపద సమయాల్లో ఆడపిల్లలు 1098, డయల్ 100ను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజరాజేశ్వరి, ఇన్‌చార్జి హెచ్ఎం. సత్యం, అంగన్‌వాడీ టీచర్లు అంబటి మణెమ్మ, మండారి అరుణ పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికల అక్రమ రవాణా, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలికా విద్య ఆవశ్యకత, బాల్య వివాహాల వల్ల నష్టాలపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం కర్నాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెర్వుగట్టు హుండీ లెక్కింపు

నార్కట్‌పల్లి డిసెంబర్ 21: మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీని గురువారం లెక్కించారు. గుట్ట కింద అమ్మవారి హుండీ ఆదాయం రూ. 3,94,730, గుట్ట పైన స్వామివారి హుండీ ఆదాయం రూ. 23,77,510లు మొత్తం కలిపి 28 రోజులకు రూ. 27,72,240లు వచ్చినట్లు ఆలయ ఈఓ నవీన్ తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్పీ అపూర్వ రావు
- జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ అపూర్వరావు

నీలగిరి, డిసెంబర్ 21: ఈ నెల 30న జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ అపూర్వరావు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం పోలీసు అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి అన్నారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 16 ఫంక్షనల్ వర్టికల్స్ రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసుల్లో సత్వర న్యాయం జరుగుతుందని,కక్షి దారులకు అందరూ సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. సమావేశంలో నల్లగొండ, మిర్యాలగూడ డీఎస్పీలు శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి, డీ.సీఆర్‌బీ డీఎస్పీ సైదా నాయక్, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

దామరచర్లలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి

యాసంగి సాగుకు సాగర్ నీటిని విడుదల చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

దామరచర్ల, డిసెంబర్ 21 : నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులో యాసంగి సాగుకోసం సాగర్ నీటిని విడుదల చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయకట్టు రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి సాగర్‌కు నీటిని విడుదల చేయించాలనీ ఆయన డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో విపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఇండియా కూటమి పిలుపు మేరకు జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, జిల్లా కమిటీ సభ్యుడు రవినాయక్, మండల కార్యదర్శి వినోద్‌నాయక్, నాయకులు సైదులు, పాపానాయక్, ఎర్రానాయక్, కోటిరెడ్డి, ఖాజా, దయానంద్ పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఏఓ శ్రవణ్‌కుమార్

నార్కట్‌పల్లి, డిసెంబర్ 21: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని డీఏఓ పి. శ్రవణ్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక రైతు వేదిక ప్రాంగణంలో మండలంలోని వ్యవసాయ ఉత్పత్తుల అధీకృత డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విత్తన, ఎరువుల విక్రయాల విషయంలో పాటించవలసిన విషయాలను, విధి విధానాలను పాటించాల్సిన సూచనలు సలహాలను వివరించారు. విత్తనాలు, ఎరువుల నాణ్యత విషయంలో ఎలాంటి లోపలైనా గమనించినట్లైతే శాఖా పరమైనచర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాధికారి వై గిరిప్రసాద్, ఏఈఓ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

దేవరకొండ, డిసెంబర్ 21 : ప్రయాణికుల సమస్యలు తెలుసుకొని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 9959226311 నంబర్‌కు డయల్ చేసి ప్రయాణికులు తమ సూచనలు, సమస్యలు తెలుపాలని కోరారు.

24న త్రిపురారం మండల సర్వసభ్య సమావేశం

త్రిపురారం, డిసెంబర్ 21: ఈ నెల 24న మండల సర్వసభ్య సమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనుముల పాండమ్మశ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అలివేలు మంగమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు మండలస్థాయి అధికారులు హాజరు కావాలని సూచించారు. సమావేశాన్ని హాజరు కాని అధికారులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి, డిసెంబర్ 21 : ఈ నెల 22న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యాదహరికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు. ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు.

రైతుబంధు డబ్బులు అందించాలి : రాజునాయక్

తిరుమలగిరి(సాగర్), డిసెంబర్ 21: రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు డబ్బులను వెంటనే అందించాలని తెలంగాణ గిరిజన సంఘం మండలాధ్యక్షుడు కొర్ర రాజునాయక్ కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా ద్వారా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు ఎకరం లోపు రైతులకే రూ.5వేల చొప్పున అందాయని, మిగిలిన రైతులకు అందలేదని పేర్కొన్నారు. వెంటనే మిగిలిన రైతులకూ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

పదో విడుత హరితహానికి ఏర్పాట్లు చేయాలి

- ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 21 : పదో విడుత హరితహారం కార్యక్రమంలో నాటేందుకు అవసరమైన మొక్కలను నర్సరీల్లో పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఆదేశించారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధిహామీ ఫీల్డ్‌అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నర్సరీల్లో ప్లాస్టిక్ సంచులను, అందులో నింపేందుకు అవసరమైన మట్టిని తెప్పించాలన్నారు. 9వ విడుత హరిత హారంలో నాటిన మొక్కల్లో ఎండిపోయిన వాటి స్థానంలో కొత్తవి నాటాలని, రాబోయే వేసవిలో మొక్కలు ఎండిపోకుండా వన సంరక్షకుల ద్వారా రోజూ నీటిని అందించాలని సూచించారు. జాతీయ ఉపాధిహామీ పథకం కింద మండలంలో చేపట్టిన పనులపై త్వరలో సామాజిక తనిఖీ ఉంటుందని, రికార్డులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎంపీఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకుడు కరుణాకర్‌రావు, ఈసీ కళావతి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- అధికారులకు సీపీఎం నాయకుల వినతి

నిడమనూరు, డిసెంబర్ 21 : అనుమతులు లేకుండా గ్రామాల్లో ఎరువుల దుకాణాలు నిర్వహిస్తూ నాసిరకం పురుగుల మందులు, విత్తనాలు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. మండలంలోని ఎర్రబెల్లి, గుంటిపల్లి, ముకుందాపురం, పార్వతీపురం, తుమ్మడం గ్రామాల్లో రైతులకు పెట్టుబడుల పేరుతో నాసిరకం విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను అంటగట్టి అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్, నాయకులు కొమాండ్ల గుర్వయ్య, మల్లికంటి చంద్రశేఖర్, శేఖర్, కోదండ చరణ్‌రాజ్, పుల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు.

వెలిమినేడును మండలంగా చేయాలని వినతి

ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతపత్రం అందజేస్తున్న శివప్రసాద్

చిట్యాల, డిసెంబర్ 21 : వెలిమినేడును మండలంగా ఏర్పాటు చేయాలని, అలాగే గ్రామ శివారులో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం సేకరించిన అసైన్డ్, పట్టా భూములను పరిరక్షించాలని, ఎంపీఎల్ కంపెనీ విస్తరణను నిలిపివేయాలని కోరుతూ వెలిమినేడు మండల సాధన సమితి అధ్యక్షుడు పోలగోని శివప్రసాద్ ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

హిందుపూర్ శ్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్లు

వైకుంఠధామం అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

నీలగిరి, డిసెంబర్ 21 : నల్లగొండ పట్టణంలో సుమారు రూ.3 కోట్లతో నిర్మిస్తున్న హిందూపూర్ శ్మశాన వాటిక అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేసి సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రగతి నిధుల నుంచి హిందూపూర్ శ్మశాన వాటిక నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

వైభవంగా జ్యోతిర్ల లింగాల మహాపడిపూజ

రామగిరి, డిసెంబర్ 21: నల్లగొండలోని పానగల్‌లోని పచ్చల సోమేశ్వరాలయంలో గురువారం శివదీక్ష స్వాముల ఆధ్వర్యంలో జ్యోతిర్ల లింగాల మహాపడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ముక్కంటికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు చేశారు. పూజలో నల్లగొండకు చెందిన కంజర శ్రీనుస్వామి భజన బృందం భక్తిగీతాలు అలపించారు. ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రంతో మార్మోగింది. ఈ పూజల్లో శివదీక్ష స్వాములు, భక్తులు, పానగల్ వాసులు పాల్గొన్నారు.

24న శ్రీ హనుమాన్ యజ్ఞమహోత్సవం

నకిరేకల్, డిసెంబర్ 21 : పట్టణంలోని శివాలయం వీధిలోనున్న ఆభయాంజనేయ స్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకం, 24న శ్రీ హనుమద్వ్రత మహోత్సవం, హనుమాన్ యజ్ఞమహోత్సవం జరపనున్నట్లు ఆలయ చైర్మన్ కోటగిరి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యజ్ఞం మీద కూర్చొనదలచినవారు ఆలయ పురోహితులను గానీ, కమిటీవారిని గాని సంప్రదించాలని కోరారు.

చిన్నారులకు అన్నప్రాసన

అన్నప్రాసన చేయిస్తున్న సర్పంచ్ సుధాకర్ నాయక్

మర్రిగూడ, డిసెంబర్ 21 : మండలంలోని ఖుదాబక్షపల్లి అంగన్‌వాడీలో గురువారం పోషణ్ అభియాన్‌లో అంగన్‌వాడీ అధికారులు అన్నప్రాసనం నిర్వహించారు. సర్పంచ్ ఆంబోతు సుధాకర్ నాయక్ చిన్నారులకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశ్,ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, యశోద పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని జిలకరకుంటతండాలో, మొల్కచర్ల, దూద్యతండా అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన, అక్షరభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పీఎస్ హెచ్ఎం కాశీయాదవ్, అంగన్‌వాడీ టీచర్లు మణెమ్మ, సరిత, రాణి, హెల్పర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీకి శుభాకాంక్షలు

రామగిరి, డిసెంబర్ 21: రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీగా నియామకమైన బుర్రా వెంకటేశం గౌడ్‌ను ఎంజీయూ ఓఎస్‌డీ అల్వాల రవి గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.

నేడు హాలియాలో క్రిస్మస్ గిఫ్ట్‌ప్యాక్‌ల పంపిణీ

హాలియా, డిసెంబర్ 21 : క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం క్రైస్తవులకు అందించిన గిఫ్ట్‌ప్యాక్‌లను శుక్రవారం హాలియాలోని లక్ష్మీనర్సింహగార్డెన్ ఫంక్షన్‌హాల్లో పంపిణీ చేయనున్నట్లు తాసీల్దార్ జయకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. క్రైస్తవులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మెడికల్ షాపు దగ్ధం

దేవరకొండలో దగ్ధమైన మెడికల్ షాపు

దేవరకొండ, డిసెంబర్ 21 : దేవరకొండ పట్టణంలో జాతీయ రహదారి పక్కన ఉన్న మెడ్‌ప్లస్ మెడికల్ దుకాణంలో గురువారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. ఉదయం 6 గంటల ప్రాంతంలో మెడికల్ షాపు నుంచి పొగలు రావడం గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. మెడికల్ షాపులో ఉన్న సిరప్ సీసాలు, ట్యాబ్‌లెట్స్‌తో పాటు మెడికల్ కిట్స్ అగ్నికి ఆహుతైనట్లు షాపు యజమాని తెలిపాడు. సుమారు 5 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు చెప్పారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నకిరేకల్, డిసెంబర్ 21 : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నీడ్స్ ఆన్ పీపుల్స్ ప్రోగ్రాంలో భాగంగా లయన్స్ క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సాయిబాబా గుడి ప్రాంగణంలో డిస్ట్రిక్ జీఎల్‌టి కోఆర్డినేటర్ దశరథ సహకారంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, డిస్ట్రిక్ కమిటీ చైర్మన్ బొల్లం శోభాకృష్ణమూర్తి, నెమరుగొమ్ముల రామ్మోహన్‌రావు, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంపీఎస్ విస్తరణను నిలిపివేయాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న నాగరాజు

చిట్యాల, డిసెంబర్ 21 : మండలంలోని వెలిమినేడు శివారులో గల ఎంపీఎస్ కంపెనీ విస్తరణను ఆపివేయాలని కోరుతూ వెలిమినేడు గొర్రెలు పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు బైకాని నాగరాజు కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారి సురేశ్ బాబుకు గురువారం వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని 295,299, 300 సర్వే నంబర్లలలో ఎంపీఎల్ కంపెనీ 60 వేల టీపీఏ సామర్థ్యంతో ఉన్నదని 1.20 లక్షల టీపీఏ సామర్థ్యానికి పెంచడానికి ఏర్పాట్లు చేస్తున్నారని అట్టి ప్రయత్నం నిలిపివేయాలని ఆ వినతిపత్రం కార్యక్రమంలో ఏర్పుల శ్రీశైలం, దుర్గం లింగస్వామి, మద్యపురం శ్రీశైలం, దేశబోయిన వెంకటేశ్, బైకాని స్వామి, పెంబల మల్లేశం, దోటి అంజయ్య పాల్గొన్నారు.

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ చేయూత

నకిరేకల్, డిసెంబర్ 21 : శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన గంధమల్ల మదన్‌తేజ్ తండ్రి రాములు కొంత కాలంగా ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ నల్లగొండలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దాంతో బాధితుడికి లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ రూ.20,200 అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి బ్రహ్మదేవర నరేశ్ సభ్యులు రాచమల్ల శ్రీను, ప్రవీణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పేద కుటుంబానికి యువకుల చేయూత

హాలియా, డిసెంబర్ 21 : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహింపేట గ్రామానికి చెందిన షేక్ మైబెల్లి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడిది పేద కుటుంబం కావడంతో గ్రామ యువకులు వివిధ వర్గాల నుంచి రూ. 71,223 సేకరించి గురువారం కుటుంబ సభ్యులకు అందించారు. నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వారిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో అంజత్‌ఖాన్, ఈగల కొండల్, అనుముల సాయి, యువకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మర్రిగూడ, డిసెంబర్ 21 :మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన తుప్పరి సత్తయ్య కూతురు మహాలక్ష్మీ(15) డెంగ్యూ జ్వరంతో మాల్‌లోని ప్రైవేట్ దవఖానాలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. కుటుంబ పెద్ద సత్తయ్య దివ్యాంగుడు కావడంతో బాధిత కుటుంబాన్ని భవిష్యత్‌లో తన ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటానని చైర్మన్ ముత్తు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్పర్సన్ మాడ్గుల శిరీష, సభ్యులు పగడాల కళ్యాణ్, మొగిలి కిషన్, పందుల శ్రీనివాస్ గౌడ్, పాపయ్య,జాల గణేశ్ పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

నీలగిరి, డిసెంబర్ 21 : మండలంలోని పెద్దసూరారం జడ్పీ హైస్కూల్‌లో 9, 10వ తరగతి విద్యార్థులకు గ్రామపెద్దలు ఏడుదొడ్ల కొండల్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి ఆర్థిక సాయంతో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ట్రస్ట్ సీఈఓ మారం గోనారెడ్డి నోట్‌బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యాదగిరి, ఎంపీటీసీ రత్నమాల, పాండయ్య, ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన చింతల జ్యోతి భర్త సతీష్, వయసు 35 సంవత్సరములు, వృత్తి: గృహిణి, నివాసం ఇంటి నెం.2-89, గ్రామం: పర్వతగిరి, మండలం:కనగల్, జిల్లా: నల్లగొండ గారు ఇచ్చు ప్రకటన ఏమనగా, నా ప్లాట్ యొక్క విక్రయ దస్తావేజు నెం.4325/2014, తేది:09-05-2014 మరియు దాని సవరణ దస్తావేజు నెం.18075/2023, తేది:02-12-2023 ద్వారా సంక్రమించినటువంటి ప్లాట్ యొక్క ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజులు నెం.282/2007, తేది:04-01-2007, మరియు 1372/2012, తేది:27-01-2012, SRO-Nalgonda గలవి, దర్వేశిపురం నుండి నల్లగొండకు 12-12-2023 రోజున ఆటోలో వెళ్లుచుండగా పోయినవి. ఇట్టి విషయంపై నల్లగొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు కంప్లయింట్ చేసినారు. ఇట్టి ప్లాట్ యొక్క వివరములు ఖాళీ స్థలం ప్లాట్ నెం.34, సర్వే నెం.17, విస్తీర్ణం 200.00 చదరపు గజములు=167.22 చదరపు మీటర్లు, దర్వేశిపురం గ్రామం, కనగల్ మండలం, నల్లగొండ జిల్లా. సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం: ప్లాట్ నం.35, దక్షిణం:20.00 గల వెడల్పు రోడ్, తూర్పు:20.00 వెడల్పు గల రోడ్, పడమర:ప్లాట్ నెం.30. ఎవ్వరికైనను పై దస్తావేజు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన చిరునామాలో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
సెల్: 9440422393

నల్లగొండ
తేది:21-12-2023

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F పర్యర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**PLOT FOR